విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 9, మే 2024

అనంతపురంలో స్టాగ్నేప్ ఈవీ షోరూమ్ ప్రారంభం..

- గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ ఉనికిని విస్తరించడమే లక్ష్యంగా అడుగులు

విశాలాంధ్ర, అనంతపురం : ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో మార్గదర్శకంగా కొనసాగుతున్న గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్లోని అనంతపురంలో 'తన మొదటి షోరూమ్'ను ప్రారంభించడం ద్వారా స్థిరమైన మొబిలిటీ పట్ల తన నిబద్ధతను దా చాటుకుందనీ సంస్థ ప్రతినిధులు ప్రకటనలో తెలిపారు. రామ్ నగర్లోని నీరు ప్రగతి పార్క్ వద్ద వ్యూహాత్మకంగా రూపొందించబడిన ఈ అత్యాధునిక సదుపాయం 2000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒక షోరూమ్ మరియు ప్రత్యేక సర్వీస్ సెంటర్ రెండింటినీ కలిగి ఉంది. ఆటోమోటివ్ రంగంలో పేరుగాంచిన ఎస్.కె మోటార్ కార్పొరేషన్తో భాగస్వామ్యంతో, గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ అనంతపురం, దాని పరిసర ప్రాంతాలలో రవాణా రంగంలో విప్లవా త్మక మార్పులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మిస్టర్ హైదర్ ఖాన్, సీఈఓ, గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ మాట్లాడుతూ, అనంతపురంలో కంపెనీ అడుగుపెట్టడంపై తన విజన్ను ప్రకటించారు. మిస్టర్ తమ్మినేని వారి కృష్ణ, వ్యవస్థాపకులు, ఎస్.కె మోటార్ కార్పొరేషన్, ఈ భాగస్వామ్యం గురించి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. "గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ ఆటోమాటివ్ రంగంలో నిరంతర ఆవిష్కరణలు, స్థిరత్వానికి ప్రసిద్ధి చెందిన బ్రాండ్. మేము వారితో భాగస్వామ్యం చేసుకున్నందుకు చాలా సంతోషిస్తున్నాము

2016 టెట్రా మద్యం ప్యాకెట్లు స్వాధీనం..

స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లతో పోలీసులు

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ నియోజకవర్గం వి.కొత్తకోట గ్రామ శివారులో బుధవారం రూట్ వాచ్ చేస్తుండగా ద్విచక్ర వాహనాలలో అక్రమంగా 2016 టెట్రా మద్యం ప్యాకెట్లను తీసుకొస్తున్న సప్తగిరి మరియు వెంకటేశులు అనే వ్యక్తు లను అరెస్టు చేసి ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్కు పంపినట్లు సబ్ ఇన్స్పెక్టర్లు పి.కిషోర్ కుమార్ ప్రవీణ్కుమార్ నాయక్లు విలేకరులకు తెలిపారు. సెబ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అనంతపురం వారి ఆదేశాలు మేరకు రూట్ వాచ్ చేసి దాడులు చేసినట్లు పేర్కొన్నారు ఈ దాడులలో సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ మాజీ ఎంపీటీసీ రమేష్ టీడీపీలోకి చేరిక ..

కాల్వ శ్రీనివాసులు సమక్షంలో టీడీపీలో చేరుతున్న రమేష్

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని దర్గా హొన్నూరు, గోనెహాల్, గ్రామాల నుండి క్లస్టర్ కన్వీనర్ కేశవరెడ్డి, మాజీ జెడ్పిటిసి వాణి జగన్నాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ కేశప్ప ల ఆధ్వర్యంలో వైసీపీ నుండి భారీగా చేరికలు తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు సమక్షంలో చేరారు. వైసీపీ మాజీ ఎంపీటీసీ రమేష్, వార్డ్ మెంబర్ అడివప్ప ల తోపాటు మారో 30కుటుంబలు కాలవ శ్రీనివాసులు వారికి టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కుటమి సంక్షేమ పథకాలు మెచ్చుకొని టిడిపిలో చేరమన్నారు. వీరితోపాటు కోళగనహళ్లి, కలుహెరాళ గ్రామాలకు చెందిన వైసిపి కార్యకర్తలు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బలరాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమ్మరి మల్లి కార్జున, సొల్లపురం బాబు, ముల్లంగి నారాయణస్వామి, కొత్తపల్లి మహేంద్ర, పయ్యావుల అనిల్ ఉప్పరహాల్ స్వామి సోమనాథ్ గౌడ్ కేసప్ప ఆనంద్ డిఎల్ రామాంజనేయులు నాగరాజు వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడు చిన్న పుల్లారెడ్డి మృత దేహానికి నివాళులు

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండలం చిక్కేపల్లి గ్రామంలో టీడీపీ నాయకుడు చిన్న పుల్లారెడ్డి వడదెబ్బతో ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ సీనియర్ నాయకులు క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి,టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య లు చిక్కేపల్లి గ్రామానికి వెళ్లే పుల్లారెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించారు. పుల్లారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గండికోట లక్ష్మణ్ దివాకర్ రెడ్డి, నాగిరెడ్డి వెల్డింగ్ బాబు, మోసే,ఉన్నారు.

విస్తృతంగా ఎన్నికల ప్రచారం..

విశాలాంధ్ర-యాడికి: మండలంలో టీడీపీ కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు మాజీ ఎంపీపీ వేలూరి రంగయ్య ఆధ్వర్యంలో బుధవారం చిక్కేపల్లి, తిరునాంపల్లి, తిప్పారెడ్డిపల్లి గ్రామాల్లో ఆయా గ్రామ నాయకులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ అభ్యర్థిజేసీ అస్మిత్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో రూపునేని రాజ శేఖర్, దివాకర్రెడ్డి, నాగిరెడ్డి, పేరం రవి, సుధాకర్ రెడ్డి, రంగనాథ్ రెడ్డి రంగనాథ్రెడ్డి, ప్రభాకర్రెడ్డి, ఆదినారాయణ, మిట్ట ఖాదరవల్లి, రామానాయుడు, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

హక్కుల కోసం పోరాడే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిని ఆదరించండి

- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి

- అజాద్నగర్లో ప్రచారం..

ప్రచారం నిర్వహిస్తున్న నారాయణస్వామి, నాయకులు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ప్రజా హక్కుల కోసం ఉద్యమాలు చేసే కమ్యూనిస్టు అభ్యర్థి అయిన జాఫర్ను గెలిపించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామి ఓటర్లను కోరారు. బుధవారం ఇండియా కూటమి అభ్యర్థు లను గెలిపించాలని నగరంలోని సీపీఐ అభ్యర్థి జాఫర్ తో పాటు వందలాది సీపీఐ కార్యకర్తలతో ప్రచార కార్యక్రమం చేపట్టారు. అభ్యర్థి జాఫర్ మాట్లాడుతూ ఇంత వరకు ప్రజాజనాన్ని దోచుకొనె వారు ఎన్నికై ప్రజలను మోసానికి గురి చేసిన వాటిని గుర్తించి నిత్యము ప్రజల కోసం ముందుండి పోరాడే కమ్యూనిస్టు పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని జాఫర్ కోరారు. ప్రచార కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె.రాజారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సీపీఐ నగర్ కార్యదర్శి శ్రీరాములు, సి.లింగమయ్య, పి.రామకృష్ణ, సీపీఐ నగర సహాయ కార్యదర్శి బి.రమణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష కుమార్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్ రాజేష్, నాగరాజు. నగర సహాయ అల్లిపీర ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్య దర్శి కుళాయిస్వామి, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ఎలుట్ల నారాయణ స్వామి, రామాంజి,చందు బాషా,గాధి లింగంప్ప, వి.కె.కృష్ణుడు, సుందర్ రాజు, మున్నా, ఏఐవై ఎఫ్, ఏ.ఐ.ఎస్.ఎఫ్. సీపీఐ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ ..

విశాలాంధ్ర-ఉరవకొండ: మండే వేసవి కాలంలో ఎండకు ఎండుతూ పొట్టి కూటి కోసం రోడ్డు ప్రక్కన కాయగూరలు, పండ్లు, పూలు వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారులకు అభయ ఫౌండేషన్ వారి సహకారం తో నిస్వార్థ ఫౌండేషన్ సభ్యుడు బుధవారం ఉరవకొండ పట్టణంలో ఉచితంగా గొడుగులు పంపిణీ చేశారు. విపరీతమైన ఎండలకు వడదెబ్బకు గురికాకుండా వారి ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ దాదాపు 15 మంది వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేసినట్లు నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట తెలిపారు.

ఎన్నికల వ్యయ పర్యవేక్షణ పక్కాగా చేపట్టాలి

- పార్లమెంట్కు రూ..95 లక్షలు, అసెంబ్లీకి రూ.40 లక్షల ఖర్చు మాత్రమే అభ్యర్థులకు అనుమతి

- సాధారణ ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఈనెల 13వ తేదీన సాధారణ ఎన్నికలు - 2024 పోలింగ్ జరగనుందని, ఎన్నికల వేళ ఎన్ఫోర్సుమెంట్ ఏజెన్సీలు మరింత అప్రమత్తంగా ఉండాలని సాధారణ ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్ (రిటైర్డ్) ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఎన్నికలు వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారులు, ఎంసిఎంసి నోడల్ అధికారులతో కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి వినోద్కుమార్. ఎన్నికల వ్యయ పరిశీలకులతో కలసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల వ్యయ పర్యవేక్షణ పక్కాగా చేపట్టాలన్నారు. పోలింగ్కు నాలుగు రోజులు మాత్రమే సమయం ఉండడంతో ఎన్ఫోర్సుమెంట్ ఏజెన్సీల మధ్య సమన్వయం ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో సమాచారం చేరవేతలో ఎలాంటి అలస్యం ఉండరాదన్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి రూ.95 లక్షలు, అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి రూ.40 లక్షలు అభ్యర్థులు ఖర్చు చేయాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించిందన్నారు. అభ్యర్థుల ఎన్నికల వ్యయాలపై నిఘా ఉంచాలన్నారు. రిజిస్టర్లలో ప్రతి ఖర్చు నమోదు చేయాలన్నారు. అభ్యర్థులు ఎక్కడైనా మద్యం, డబ్బు, ఇతర వస్తువులు పంపిణీ చేస్తుంటే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్కు నాలుగు రోజులు మాత్రమే ఉండడంతో ఇది చాలా కీలకమైన సమయం అని, ఎన్ఫోర్సుమెంట్ అధికారులు, ఎస్.ఎస్.టి, ఎఫ్.ఎస్.టి టీములు మరింత జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలన్నారు. యూపీఐ ద్వారా చిన్నచిన్న స్థాయిలో నగదు బదిలీ జరిగే అవకాశం ఉంటుందని, అలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాకు కర్ణాటక సరిహద్దు ప్రాంతం చాలా ఎక్కువగా ఉంటుందని, వాహనాల ద్వారా ఎలాంటి మద్యం డబ్బు, రవాణా కాకుండా సరిహద్దు దాటకుండా చూడాలన్నారు. సెబ్, పోలీసు అధికారులు కూడా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వైఖోమ్ నిదియా దేవి పోలింగ్ కు చివరి 72 గంటల స్ట్రాటజీని వివరించారు. అనంతరం ప్రత్యేక వ్యయ పరిశీలకులు కలెక్టరేట్లోని జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ను తనిఖీ చేశారు. సమీక్షలో అనంతపురం పార్లమెం టరీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల వ్యయ పరిశీల కులు విలాస్ వి.షిండే ఐ.ఆర్.ఎస్ (సీనియర్ అధికారి), జిల్లా లోని రాయదుర్గం, ఉరవకొండ, గుంతకల్లు, తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల వ్యయ పరిశీల కులు నితిన్ అగర్వాల్ ఐ.ఆర్.ఎస్, అనంతపురం అర్బన్, రాప్తాడు, సింగనమల, కళ్యాణదుర్గం నియోజక వర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు పాల్గొన్నారు.

ఇండియా కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి...

- అనంత సీపీఐ అభ్యర్థిని జాఫర్ను బలపరచండి..

- ఎన్నికల ప్రచారంలో సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాంభూపాల్

ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, ఎమ్మెల్యే అభ్యర్థి జాఫర్

విశాలాంధ్ర, అనంతపురం.. ఇండియా కుటమితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఇండియా కూటమి సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ అభ్యర్థిని తమ ఓటు ద్వారా గెలిపించాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా సీపీఐ అనంత అర్బన్ అభ్యర్థి జాఫర్ తో పాటు సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ ప్రతి ఒక్క ఓటర్లను పలకరిస్తూ ఇండియా కూటమి కంకి కొడవలి గుర్తు అయినటువంటి సిపిఐ అనంత అభ్యర్థి జాఫర్, కాంగ్రెస్ పార్టీ అనంత పార్లమెంట్ అభ్యర్థి వి.మల్లికార్జున హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. నిరంతరం పేద ప్రజల సమస్యల పరిష్కార దిశగా పోరాడే వ్యక్తులను తమ ఓటు ద్వారా బలపరిచి అసెంబ్లీ, లోక్ సభలకు పంపించినప్పుడే మరింత వేగవంతంగా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. అనంత అర్బన్ అభ్యర్థి జాఫర్ అనంత సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. సీపీఐ అనంత అభ్యర్థి జాఫర్ కంకి కొడవలి గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు, సహాయ కార్యదర్శి రమణ, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ అధ్యక్షుడు రాజేష్ సీపీఐ సహాయక కార్యదర్శి అలిపిర, సీపీఎం నాయకులు రామిరెడ్డి, ప్రకాష్, వెంకటనారాయణ జీవ మసూద్ గఫూర్, రామ్రెడ్డి, వెంకట్ నారాయణ, సీపీఐ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

రాప్తాడులో ఈసారి ఖచ్చితంగా టీడీపీ జెండా ఎగురుతుంది ..

- పరిటాల రవి కోడళ్లు విస్తృత ప్రచారం..

విశాలాంధ్ర-రాప్తాడు: ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకున్న నేపథ్యంలో పరిటాల రవి కోడళ్లు పరిటాల జ్ఞాన, పరిటాల తేజశ్వి విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం నుంచి పరిటాల జ్ఞాన ఆత్మకూరు మండల కేంద్రంలో, పరిటాల తేజశ్వి అనంతపురం రూరల్ మండలం నరసనాయుని కుంట గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో కలసి వారు గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ కూటమి మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లారు. మా ఓటు టీడీపీకే అంటూ మహిళలు అంటున్నారని... గ్రామాల్లో తమకు వస్తున్న స్పందన చూస్తుంటే కచ్చితంగా ఈసారి టీడీపీకి భారీ విజయం ఖాయమనిపిస్తోందన్నారు. పరిటాల సునీత మ్మను గెలిపించుకోవాలనే పట్టుదల ప్రతి ఒక్కరిలో కనిపిస్తోందని.. గతంలో జరిగిన తప్పు మరోసారి జరగనివ్వమని ప్రజలు చెబుతున్నారన్నారు. ఈసారి రాప్తాడులో కచ్చితంగా టీడీపీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు.

చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకే.. ఇష్టారాజ్యంగా కేతిరెడ్డి పెద్దారెడ్డి వ్యాఖ్యలు

- మండిపడ్డ టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-యాడికి : మండలం వ్యాప్తంగా వైసీపీ తాడిపత్రి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి మంగళవారం నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడిన విధానంపై టీడీపీ మండల నాయకులు మండిపడ్డారు. బుధవారం మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో కేతిరెడ్డి పెద్దారెడ్డి యాడికి మండలానికి చేసిన అభివృద్ధి చెప్పుకోలేక రాయలచెరువు టీడీపీ నాయకులను భయపెట్టే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. చేసిన మంచిని తెలియపరుస్తూ ఓట్లు అడగడా నికి రావాలి కానీ చేసిన అభివృద్ధి చెప్పుకోవ డానికి ఏమీ లేక నియోజకవర్గ ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తి మండల స్థాయి నాయకులను భయభ్రాంతు లకు గురి చేసేలా మాట్లాడితే భయపడేది ఏమీ లేదని, 13 తారీకు జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలే ఓటుతో బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశానికి జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ పరిమి చరణ్ కులశేఖర్ నాయుడు రవి కుమార్ రెడ్డి తదితర నాయకులు హాజరయ్యారు.

ప్రకాష్ రెడ్డి పతనం ఖాయమైపోయినట్లే...

- అభివృద్ధికి తిలోదకాలు ఇచ్చిన వైనం

-మాజీ మంత్రి పరిటాల సునీత ఎంపీ అభ్యర్థి బి.కే

విశాలాంధ్ర-రాప్తాడు: ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రకాష్ రెడ్డికి పతనం ఖాయమైనట్లేనని ఇందుకు కారణం అభివృద్ధికి తిలోదకాలు ఇవ్వడమేనని మాజీ మంత్రి పరిటాల సునీత హిందూపురం ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారథి, ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు. మండలంలోని పాలచర్ల, భోగినేపల్లి, గంగలకుంట, రాప్తాడు గ్రామాల్లో బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారాన్ని భారీ జనసందోహం మధ్యన నిర్వహించారు. యాపిల్ పండ్లతో కూడిన భారీ హారాన్ని పరిటాల సునీత పార్థసారథిలకు వేశారు . రాప్తాడులో 6000 మందికి ఉపాధి కల్పించే జాకీ పరిశ్రమను తెస్తే రూ కోర్టు డిమాండ్ చేసి తెలంగాణకు పారిపోయేటట్లు చేసిన ఘనత ప్రకాష్ రెడ్డికే దక్కిందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలు ఇవ్వకుండా కేవలం తమకు అనుకూలమైన వారికే ఇప్పించారని విమర్శించారు. ఈ ఐదేళ్లల్లో గ్రామాల్లో ఎంత అధ్వాన్న పరిస్థితులు ఉన్నాయో ప్రజలు తెలుసుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందన్నారు. మాయ మాటలు చెప్పి దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చి చేసిందేమి లేదన్నారు. తన సొంత ఆస్తులు పెంచుకోవడం.. బీసీలు, ఎస్సీల పై దాడులు చేయించడం.. మళ్లీవారిపైనే కేసులు పెట్టించారన్నారు. మీరు చేసిన పనులకు బీసీలు, ఎస్సీ, ఎస్టీలు ఎంత ఆగ్రహంగా ఉన్నారో ఎన్నికల రోజు తెలుస్తుందన్నారు. రైతుల గురించి ప్రకాష్ రెడ్డి ఏ రోజు ఆలోచించిన పాపాన పోలేదన్నారు. ఆయన ఒక రైతు అయితే రైతు గురించి ఆలోచిస్తాడని.. కానీ ఏ రోజు రైతు కష్టం ఆలోచించిన వ్యక్తి కాదన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు.. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత ఎన్డీఏ కూటమిదన్నారు. గత ఐదేళ్లలో మీ గ్రామంలో ఏం అభివృద్ధి జరిగింది.. అదే తెలుగుదేశం పార్టీలో ఎలా అభివృద్ధి జరిగిందన్నది తెలుసుకోవాలన్నారు తెలుసుకోవాలన్నారు. వైసీపీ వచ్చినప్పటి నుంచి గ్రామాల అభివృద్ధి మర్చిపోయారని.. గతంలో మీరు ఓటు వేసినందుకు బాధపడుతున్న విషయం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే బాబు సూపర్ సిక్స్ పథకాలతో పాటు బీజేపీ, జనసేన, టీడీపీ కూటమి కలసి మరిన్ని పథకాలు తీసుకొస్తామన్నారు. ఈ ప్రభుత్వంలో లాగా పార్టీలు, కులాలు అంటూ చూడమని.. కచ్చితంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అభివృద్ధి, సంక్షేమం కావాలంటే చంద్రబాబుకు ఓటు వేయాలని సునీత అన్నారు. గత ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసి ఎంత తప్పు చేశారన్నది మీరే ఆలోచించుకోవాలని మరోసారి అలాంటి తప్పు చేయవద్దన్నారు. ఈ అరాచక పాలన మరోసారి వస్తే ప్రజలు తట్టుకోలేరన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కచ్చితంగా ఈసారి టీడీపీ అధికారంలోకి వచ్చాక.. కేంద్ర సహకారంతో గ్రామాలకు పెద్ద ఎత్తున నిధులు తెస్తామన్నారు. మీరు మమ్మల్ని ధైర్యంగా అడిగి పనులు చేయించుకునే హక్కు ఉంటుందన్నారు. ప్రతి గ్రామానికి కేంద్రం నిధులు తీసుకునిరావాలన్న లక్ష్యంతో తాను ఉన్నానని.. అందుకే మీ రెండు ఓట్లు సైకిల్ గుర్తుకే వేయాలన్నారు. పరిటాల సునీతమ్మను, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి అయిన నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

వైసీపీ గెలుపు కోసం మాదిగలు కృషి చేయాలి...

- ఎమ్మార్పీఎస్ నాయకులు ..

విశాలాంధ్ర-పామిడి: 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకట రామిరెడ్డి. ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణలను గెలువు కోసం మాదిగలు కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల ప్రధాన కార్యదర్శి ఎంసి సుంకన్న, రాష్ట్ర కార్యదర్శి స్వామిదాసు మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం పామిడి పట్టణ పరిధిలోని 4 వార్డులో దళిత ప్రజలు ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గంలో మాదిగల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి కృషి చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కోసం మాదిగల అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు. మాదిగలు అందరూ ఐక్యంగా పనిచేసి రాష్ట్రం మొత్తం వైఎస్ఆర్సిపి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో శివ,రాజు, నవీన్, బాలు, శివయ్య, ఓబులేష్, నరేష్,నరసింహ, ఆదినారాయణ, నరేంద్ర, పకీరప్ప, పాల్గొన్నారు.

వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాలి

రాయదుర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అభ్యర్థి అంబిక లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనతో ప్రజలు విసిగెత్తి పోయారని ఏ వర్గం వారు ఆనందంగా లేరని మే 13న జరిగే పోలింగ్ రోజు ఓటు అనే ఆయుధంతో వైసీపీ పాలనకు అంత మోదించి చరమగీతం పాడాలని రాయదుర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అభ్యర్థి అంబిక లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం బొమ్మనహాల్ మండలంలోని హెరాసల్లి, వన్నళ్ళి, దర్గా హొన్నూరు, గోవిందవాడ, సింగనహళ్లి, గోనేహాల్ గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వంలో అన్ని నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజలను నడ్డి విరిచారని, చంద్రబాబు అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్ని రకాలుగా బాగుపడుతుందని పేదల జీవితాల్లో వెలుగు నింపేలా కూటమి మేనిఫెస్టో విడుదల చేసిందని తెలిపారు. ఒక కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఎంతమంది పిల్లలు ఉంటే తల్లికి వందనం పేరుతో డబ్బులు ఖాతాలో జమ చేస్తారని తెలిపారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించా లని కోరారు. గెలిచిన వెంటనే తాగునీటి సమస్య ఉన్న గ్రామా లలో ప్రత్యేక శ్రద్ధతో తాగునీటి సమస్య పరిష్కరిస్తామని తెలి పారు. దర్గాహొన్నూరు, గోవిందవాడ గ్రామాల భూములకు హంద్రీనీవా కాలువ ద్వారా నీటిని తీసుకొచ్చి పంటలను సశ్యా మలం చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బలరాం రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్య క్షులు కొండాపురం కేశవరెడ్డి, మాజీ జడ్పీటీసీలు కుమ్మరి మల్లికార్జున, జగన్నాథ్ రెడ్డి, టిడిపి నాయకులు ముల్లంగి నారాయణస్వామి, లక్ష్మీరెడ్డి, సొల్లాపురం బాబు, కొత్తపల్లి మహేంద్ర, టీడీపీ యువ నాయకుడు సోమనాథ్ గౌడ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 9, మే 2024

దేశ భవిష్యత్తుకు పునాది రాయి కాంగ్రెస్ పార్టీ

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రంగన అశ్వర్థ నారాయణ

ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న అశ్వర్థ నారాయణ

విశాలాంధ్ర-ధర్మవరం : కాంగ్రెస్ పార్టీ దేశ భవిష్యత్తుకు పునాది రాయి వంటిదని, కాంగ్రెస్ గెలుపుతోనే దేశం, రాష్ట్రంలో శాశ్వత అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రంగన అశ్వర్థ నారాయణ తెలిపారు. బుధవారం పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ రోడ్, సిద్ధయ్యగుట్ట, దుర్గా నగర్, రేగాటిపల్లి రోడ్, సత్యసాయినగర్, జోగోని కుంట, పోతుకుంట కాలనీ, గిర్రాజు కాలనీ జిల్లాలోని వ్యాపారుల వద్దకు, ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను తెలుపుతూ, ఆంధ్రప్రదేశ్లో కూడా కచ్చితంగా అభివృద్ధి బాటలో నడవాలి అంటే అధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతూ మణిపూర్ లాంటి రాష్ట్రాలలో మారణ హెూమం సృష్టించిందని ఆరోపించారు. మణిపూర్ ఘటనపై కాంగ్రెస్ అధిష్టానం మొదలుకొని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల కూడా ముక్తకంఠంతో ఖండించారన్న విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో శాంతి భద్రతలను కాపాడాలన్న, ప్రజా స్వామ్యంతో పాటు భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయకుండా చూడాలన్న కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవు తుందని తెలిపారు. కర్ణాటక, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాయని, అదే విధంగా ఆంధ్రప్రదేశ్లో ప్రజలు ఆశీస్సులు తప్పక అందజేస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తీసుకురావడంతో పాటు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. చేనేతకు జీఎస్టీని మినహాయింపు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సిఏఏ, ఎన్ ఆర్సి, ఎన్పిఆర్, యుసిసి చట్టాలను రద్దు చేస్తామని తెలిపారు. రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు, రైతు పెట్టుబడిపై 50 శాతం లాభంతో మద్దతు ధర, ఉపాధి హామీ కూలీకి రోజుకు కనీసం రూ.400ల వేతనం, వృద్ధులకు, వితంతువు లకు రూ.4 వేల పెన్షన్, వికలాంగులకు రూ.6 వేల రూ.పెన్షన్ ఇవ్వబడుతుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ఇండియా కుటుం భకే సాధ్యమవుతుందని తెలిపారు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, ఇల్లు లేని వారికి ఐదు లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం, ప్రత్యేక హెూదా, చేనేత వ్యాపారులు కార్మికుల సంక్షేమానికి చేనేత బ్యాంకు ఏర్పాటు చేస్తామని, పట్టు ముడి సరుకు కొనుగోలుకు 40 శాతం రాయితీ ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి మధు, జేవి రమణ, వెంకటస్వామి, రవి కుమార్ వెంకటనారాయణ, శ్రీనివాసులు, పోలా లక్ష్మీనారా యణ, సీపీఎం నాయకులు ఎస్ హెచ్ భాష, జంగాలపల్లి పెద్దన్న, మారుతి, నాగార్జున, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాహీర్, షమీవుల్లా, నారాయణ స్వామి, అబ్దుల్ మునఫ్,జాఫర్, కరీం, సాయి, శంకర్, రాజు, మెహబూబ్ భాష, మన్సూర్ పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యం కోసం డంపింగ్ యార్డు తరలిస్తాం

అనంతలో మౌలిక వసతులు కల్పిస్తాం
సీపీఐ అనంత అర్బన్ అభ్యర్థి జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంత ప్రజల మెరుగైన ఆరోగ్యం కోసం డంపింగ్ యార్డ్ ను తరలిస్తామని ఇండియా కూటమి సీపీఐ అనంత అర్బన్ అభ్యర్థి సి.జాఫర్ పేర్కొన్నారు. బుధవారం ఆజాద్ నగర్, నీలిమ థియేటర్, తదితర ప్రాంతాల్లో సీపీఐ నాయకులు కార్యకర్తలు విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. జాఫర్ మాట్లాడుతూ... వైసీపీ అనంత అర్బన్ అభ్యర్థి అనంత వెంకట్రాంరెడ్డి అధికారంలోకి రావడంతోనే మూడు నెలల్లో డంపింగ్ యార్డ్ని తరలిస్తామని ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి రాగానే డంపింగ్ యార్డ్ పై ఉన్న చెత్తను తరలించకపోగా ఐదు సంవత్సర కాలంలో ఆ చెత్తపై కూడా అవినీతి కార్యక్రమాన్ని చేపట్టాడన్నారు. డంపింగ్ యార్డ్ కోసం గతంలో 18 ఎకరాల ముద్దలాపురం దగ్గర కార్పొరేషన్ పేరుమీద రాగే పరశురాం మేయర్ హయాంలో రిజిస్టర్ అయిందన్నారు. సీపీఐ పార్టీ అభ్యర్థిగా తాను అధికారంలోకి రాగానే డంపింగ్ యార్డును ముద్దలాపురం తరలించడమే మొదటి కర్తవ్యంగా పని చేస్తామ న్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ కార్యక్రమాన్ని చేపడతామన్నారు. బుక్కరాయసముద్రం చెరువుకు సంబం ధించి 365 రోజులు నీరు నిల్వ ఉండే విధంగా చర్యలు పెడతామన్నారు. ఎప్పుడైతే నీరు చెరువులో ఉన్నట్లయితే దాదాపు మూడు డిగ్రీల ఎండ వేడిమి తగ్గడంతోపాటు భూగర్భంలో నీటి శాతం పెరుగుతుందన్నారు. ప్రజలకు నీటి సమస్య లేకుండా ప్రణాళిక ద్వారా అందజేస్తామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్లో జరిగిన అవినీతిని బయట పెడతామన్నారు. ఇండియా కూటమితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. సీపీఐ అనంత అర్బన్ అభ్యర్థి సిజాఫర్ కంకి కొడవలి గుర్తుపై ఓటువేసి బలపరచాలని కోరారు. అలాగే కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వి.మల్లికార్జున హస్తం గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయకారదర్శి పి.నారాయణస్వామి,జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు జే. రాజారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు సీపీఐ నగర్ కార్యదర్శి శ్రీరాములు, సి.లింగమయ్య,పి. రామకృష్ణ, సీపీఐ నగర సహాయ కార్యదర్శి బి.రమణ, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.సంతోష్, ఏ టియుసి జిల్లా అధ్యక్షుడు ఎస్. రాజేష్, నగర సహాయ కార్యదర్శి నాగరాజు, అల్లిపీర, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుళాయి స్వామి, నగర కార్యవర్గ సభ్యులు ఎలుట్ల నారాయణ స్వామి, రామాంజి, చందు బాషా,గాధి లింగంప్పా,వి.కె.కృష్ణుడు, సుందర్ రాజు,మున్నా, ఏఐవైఎఫ్,ఏ.ఐ.ఎస్.ఎఫ్. సీపీఐ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

సజావుగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ

విశాలాంధ్ర-ధర్మవరం: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని సంజయ్ నగర్లో బీఎస్ఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటును రెండవ రోజు విధిగా కొనసాగించారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వరకు పోలీసుల పహారా మధ్య సజావుగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ జరిగిందని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలో ఎన్నికల విధులలో ఉంటు 454 మంది, ధర్మవరం నియోజకవర్గంలో పనిచేస్తూ ఇతర నియోజకవర్గంలోని వారు 97 మంది తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్, ఉప ఎన్నికల తాసిల్దార్ షణ్ముఖయాదవ్, ఎన్నికల అధికారులు, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఈనెల 9వ తేదీన బిఎస్సార్ బాయ్స్ హై స్కూల్లో ఉదయం ఏడు నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ కొనసాగుతుందని రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి మరో ప్రకటనలో తెలిపారు.

ధర్మవరం అభివృద్ధికి సత్యకుమార్యాదవ్కి ఓటు వేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి చెందాలి అంటే ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్.కె మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సతీమణి త్రివేణి తెలిపారు. బుధవారం మున్సిపల్ 1వ వార్డు నుంచి ఎన్నికల ప్రచారంలో భాగంగా మహిళలతో మాట్లాడారు. ప్రతి ఇంటికి వెళ్తూ సత్యకుమార్ యాదవ్ చేసే సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. చేనేత పనులు చేసే మహిళను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధర్మవరం లాంటి వ్యాపార కేంద్రం అభివృద్ధి కుంటు పడిందని తమకు ఈసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి అంటే చేసి చూపిస్తామని త్రివేణి తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు గిర్రాజు నగేష్, సామాజిక వేత్త గద్దం రాజగోపాల్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు, జింక చంద్రశేఖర్, రాళ్లపల్లి షరీఫ్, షఫీ, చిన్న వీరప్ప, గంగాధర్, పోతులయ్య, శ్రీరాములు, మంజునాథ్, కడప బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నరేష్ కుమార్ యాదవ్, లీలావతి పాల్గొన్నారు.

మానవత్వం పునాదులపై వెలిసినదే రెడ్ క్రాస్ సంస్థ..

విశాలాంధ్ర-ధర్మవరం: మానవత్వం పునాదులపై వెలిసినదే రెడ్ క్రాస్ సంస్థ అని ధర్మవరం టౌన్ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ నరసింహులు తెలిపారు. బుధవారం వారు ప్రపంచ రెడ్క్రాస్ దినోత్సవం శుభాకాంక్షలు ప్రజలకు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ మనం దానం చేసే రక్తపు బొట్టు మరొకరి జీవితాన్ని నిలబడుతుందని, రక్తదానం చేయండి, చేయించండి అని తెలిపారు. తల సేమియా బాధితులకు అండగా ఉంటూ రక్త దానం ప్రతి ఒక్కరూ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చిన్న రక్తపు బొట్టు, నిండు ప్రాణం కాపాడుతుందని తెలిపారు. ఆత్మీయతతో బ్రతుకు భరోసా కలిగిస్తుందని, యుద్ధాలు విపత్తులు, ప్రమాదాల గాయాలనుండి మనసుకు స్వాంతన చేకూరుతుందని చెప్పారు. ధర్మవరం పట్టణంలో ఇప్పటికే రెడ్ క్రాస్ సంస్థపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని, పలుమార్లు రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

నేటి నుండి పట్టణంలో పాదయాత్రలు

విశాలాంధ్ర-ధర్మవరం: ఎన్డీఏ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్కు మద్దతుగా ఈనెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు పట్టణంలోని 40 వార్డులలో పాదయాత్రను చేపడుతున్నట్లు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఆరో వార్డు శివానగర్ శివాలయం దగ్గర నుండి గురువారం ఉదయం 7:30 గంటలకు పూజా కార్యక్రమాలతో ప్రచారం ప్రారంభిస్తామని, కార్యక్రమంలో జనసేన, బీజేపీ, టీడీపీ కార్యకర్తలు, మండల కమిటీ అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు తప్పక పాల్గొనాలని కోరారు

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని అభివృద్ధికి ఓటర్లు పాటుపడాలని స్పందన హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్. టిఎం. బషీర్, డాక్టర్. వై. సోనియా తెలిపారు. బుధవారం మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన సార్వత్రిక ఎన్నికల ఓటింగ్కు వెళ్లే వారు ఎండలు తీవ్రంగా ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకొని, ఓటు వేయడానికి వెళ్లాలని సూచించారు. వృద్ధులు ఆరోగ్యం సరిగా లేనివారు గర్భిణీ స్త్రీలు బాలింతలు ఉదయం 6 గంటలకే ఎలక్షన్ బూతు వద్దకు చేరుకొని, త్వరగా ఓటు వేసి ఇంటికి వెళ్లాలన్నారు. మీ ఓటు ఎలక్షన్ బూతు ఎక్కడ ఉన్నదో ముందుగా తెలుసుకోవాలని, ఇంట్లోనే నీరును ఎక్కువగా తాగాలని, ఓటు వేసేందుకు వెళ్లినప్పుడు చేతి రుమాలు/ గొడుగు/ ప్రాఫ్/ టవల్ తీసుకొని వెళ్లాలని తెలిపారు. ఓటు వేయడానికి ముందుగానే టిఫిన్ లేదా భోజనం చేసి వెళ్లాలని తెలిపారు. ఓటరు గుర్తింపు కార్డు/ ఆధార్ కార్డు/ డ్రైవింగ్ లైసెన్స్/ తదితర వాటిని వెంట తీసుకొని వెళ్లాలని తెలిపారు. ఓటు వేసిన వారందరికీ స్పందన హాస్పిటల్ ఆవరణలోని ఈ క్యాంటీన్లో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉచితంగా మజ్జిగ చల్లని నీరు అందించబడునని తెలిపారు. ఓటు వజ్రాయుధం లాంటిదని తెలిపారు

శాస్త్రీయ దృక్పథం పెంచుకోవాలి

- జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షుడు బషీర్

విశాలాంధ్ర-ధర్మవరం: సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు రాజకీయ పార్టీలు కట్టుబడి ఉండాలని జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షుడు డాక్టర్ బషీర్ అన్నారు. బుధవారం స్థానిక సీతారామయ్య జూనియర్ కళాశాలలో జేవీవీ నాయకులు-పీపుల్స్ మేనిఫెస్టోను విడుదల చేసారు. అనంతరం మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో పోటీచేస్తున్న రాజకీయ పార్టీలు దేశం కోసం, భావితరాల ఉజ్వల భవిష్యత్తు కోసం,ప్రజల పక్షాన జనవిజ్ఞాన వేదిక పీపుల్స్ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను అమలు చేయాలన్నారు. ప్రభుత్వ వ్యవహారాలను మతం నుంచి వేరు చేయాలని, సైన్సును,శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించే విధంగా రాబోయే ప్రభుత్వాలు ఉండాలన్నారు. నీటిని అరుదైన ప్రజల సంపదగా పరిగణిస్తూ జాతీయ నీటి విధానాన్ని రూపొందించాలని, జీవించే హక్కులో భాగంగా నీటి హక్కును గుర్తించాలన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం శుభ్రమైన తాగునీరు దేశంలోని అన్ని ఇళ్ళకి సరఫరా చేయాలన్నారు. సీతారామయ్య మాట్లాడుతూ నూతన విద్యా విధానం (ఎన్.ఈ.పి) ఉపసంహరించుకోవాలని, విద్యా, వైద్య రంగాలకు జీడీపీలో 9 శాతం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ నుంచి కేటాయించాలని మేనిఫెస్టో డిమాండ్ చేస్తుందన్నారు. ఆహార హక్కుతో పాటు ఆరోగ్యం విద్య, ఉపాధి, సామాజిక రక్షణ పర్యావరణ పరిరక్షణతో పాటు ఆంధ్రప్రదేశ్కు విభజన హామీలను అమలు చేసేందుకు తమ కార్యాచరణ ప్రకటించాలన్నారు. జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీరణ చర్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. శాస్త్ర-సాంకేతిక రంగాలలో దేశీయ పరిశోధనలకు జిడిపిలో కనీసం 3 శాతానికి ప్రభుత్వ కేటాయింపులు పెంచాలన్నారు. కార్యక్రమంలో జెవివి నాయకులు డి.చంద్రశేఖర్ రెడ్డి, నరేంద్ర బాబు, లోకేష్, పర్వతయ్య, సురేష్, ఖలందర్, ప్రసాద్, తమ్ముడు నరేంద్ర, నారపరెడ్డి పాల్గొన్నారు.

ప్రజల సేవ చేసేందుకు రాజకీయ ప్రవేశం ...

స్వతంత్ర అభ్యర్థి పరిపూర్ణానంద స్వామి

విశాలాంధ్ర-హిందూపురం: ప్రజల సేవ చేసేందుకు రాజకీయ ప్రవేశం చేశానని, హిందూపురం ప్రాంతం అభివృద్ధి చేయాలన్న సంకల్పమే లక్ష్యమని.. అందుకే అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, తాను గెలుపొందిన తక్షణమే ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలు లబ్ధి చేకూర్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేశానని హిందూపురం నియోజక వర్గం స్వతంత్ర అభ్యర్థి పరిపూర్ణానందస్వామి పేర్కొన్నారు. బుధవారం పరిపూర్ణానంద స్వామి తన కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తనకు ఎన్నికల సంఘం అగ్గి పెట్టె గుర్తు కేటాయించిందన్నారు. మేధావులు, విద్యావంతులు నిరుద్యోగులు, రైతులు, శ్రేయోభిలాషులు, అభిమానులు తనకు సంపూర్ణ మద్దతు పలుకుతున్నారని, తన ఎన్నికల ప్రచారంలో మంచి స్పందన ఉందన్నారు. తాను గెలుపొందితే రెండు మూడు నెలల్లో గతంలో తాను అనుకున్న అభివృద్ధితోపాటు, ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలు లబ్ధి చేకూర్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేశానని, ఈనెల 10న హిందూపూర్ అంబేద్కర్ సర్కిల్లో జరిగే బహిరంగ సభలో పూర్వపరాలు వెల్లడిస్తానని తెలిపారు. తాను సంపాదన కోసం రాజకీయంలోకి రాలేదని, ప్రజాభివృద్ధి చేయాలన్న లక్ష్యమే ధ్యేయం అన్నారు.

గ్రోబ్ అంతర్జాతీయ యంత్ర పరిశ్రమ ప్రారంభం

గ్రోబ్ సంస్థను ప్రారంభిస్తున్న యాజమాన్యం, నాయకులు

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల పరిధిలోని గుడిపల్లి ఇండస్ట్రియల్ పార్క్ యందు మంగళవారం అంతర్జాతీయ యంత్ర పరిశ్రమ గ్రోబ్ ఆరవ ఉత్పత్తి సంస్థను సంస్థ యజమానులు క్రిస్టియన్ గ్రోబ్, జర్మన్ వాక్ మిల్లర్, ఉల్ ఫార్మ్ వెబర్, క్రిస్టియన్ మిల్లర్ లు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రోబ్ గ్రూప్ మొదటి సంస్థ 1968లో జర్మనీలో ప్రారంభించి నేడు ప్రపంచవ్యాప్తంగా ఆరు ఉత్పత్తి విభాగ సంస్థలు ఉన్నాయని పదిహేను సేల్స్ అండ్ సర్వీసెస్ విభాగ సంస్థలు ఉన్నాయని నేడు ప్రారంభించిన ఆరవ ఉత్పత్తి విభాగ సంస్థను ఎల్ జె నాయుడు గ్రోబ్ మిషన్ టూల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో మొదటి విడత ప్రారంభ పెట్టుబడి 135 కోట్ల రూపాయలని.. దీనిని 400 కోట్ల వరకు పెంచుతామని గ్రోబ్ సంస్థలో ప్రపంచ వ్యాప్తంగా తొమ్మిది వేల మందికి ఎంప్లాయిమెంట్ కల్పిస్తున్నదని నేడు ప్రారంభించిన ఆరవ గ్రోబ్ ఉత్పత్తి విభాగ సంస్థ లో అత్యధిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రామ్మోహన్ సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

పుట్టపర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్

విశాలాంధ్ర-పుట్టపర్తి : ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పుట్టపర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి పట్టణంలోని ఎనుములపల్లి గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గడప గడపకు వెళ్లి ప్రత్యేక హెూదా మొదలు, ప్రతి మహిళకు ఏడాదికి లక్ష , రూ.2 లక్షల రుణమాఫీ, పెన్షన్ పెంపు, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలపై అవగాహన కల్పించారు. అభివృద్ధి సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని తెలిపారు. కావున హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి, నల్లమడ మండల అధ్యక్షులు పుట్ల గంగాద్రి గౌస్ బాషా, నాయకులు పోతుల రాజు గంగాద్రి నాగేంద్ర, లక్ష్మీనారాయణ, యువ నాయకులు శ్రీధర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ఉద్యోగులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గం కేం ద్రంలో బుధవారం ఉద్యో గులు 474 మంది తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీ సులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికలను జరుగుతున్న ప్రదేశాన్ని రిటర్నింగ్ అధికారి అపూర్వ భరత్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఉదయ్ శంకర్రాజు, కమిషనర్ వంశీకృష్ణ భార్గవ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి జరిగిందంటే టీడీపీ ప్రభుత్వంతోనే...

- ఉమ్మడి కూటమి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు

విశాలాంధ్ర-రొద్దం: మండలంలో బుధవారం తెలుగు దేశం, బిజెపి, జనసేన ఉమ్మడి కూటమి హిందూపూర్ పార్లమెంట్ అభ్యర్థి బి కే. పార్థసారథి, పెనుగొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ బుధవారం వైటి రెడ్డి పల్లి, రంగాపురం, దొడగట్ట, రెడ్డిపల్లి, గోస్ మేకలపల్లి, పెద్ద గువ్వలపల్లి, చిన్న గోలపల్లి, ఆర్ కొట్టాలో, మరువపల్లి, రొద్దం తదితర గ్రామాల్లో రోడ్ షోలు వీధుల గుండా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా చేసుకొని పారిశ్రామికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలని, ఎక్కడో బళ్లారి నుంచి వచ్చిన శాంతమ్మకు, కళ్యాణ్ దుర్గం, బెంగళూరు వచ్చిన చెత్త ఉసమ్మకు ఓట్లు వేసి మోసపోవద్దని తెలిపారు. స్థానిక నాయకులను ఆదరిస్తే అందుబాటులో ఉంది మీ సమస్యలు గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతామని, గతంలో గెలిచిన ఎమ్మెల్యే శంకర్ నారాయణ పెనుగొండ నియోజక వర్గంలో కబ్జాలు, ఆర్థిక వనరులను దోచుకొని సర్వనాశనం చేశారని, ఇప్పుడు పెనుగొండకు వచ్చిన ఉషమ్మ కళ్యాణదుర్గ ప్రజలు మాకొద్దు అంటూ తరిమికొట్టడంతో పెనుగొండకు వచ్చి డబ్బుతో ఓట్లను కొని గెలుస్తానని, ప్రగల్భాలు పలుకుతున్నదని అటువంటి వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు.

కాంగ్రెస్లోకి డీలర్ సంఘం అధ్యక్షుడు

విశాలాంధ్ర-గుడిబండ: అమరాపురం మండలం కేంద్రంలో డీలర్ల సంఘం అధ్యక్షుడు శివ కుమార్తో పాటు విషసముద్రం గ్రామంలో ఉన్న గతంలో ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన నాగ రాజుతో పాటు 20 కుటుం బాలు బుధవారం అధికార పార్టీ వైకాపాను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరు అమరాపురం నుండి నీలకంఠాపురం వెళ్లి రఘువీరారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నట్లు తెలిసింది. రఘువీరారెడ్డితోనే నియోజక వర్గంలో అభివృద్ధి చెందుతుందని ఆయన మేనిఫెస్టోను నియోజకవర్గ ప్రజలు స్వీకరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గురుమూర్తి, కెంకెర శ్రీనివాసరెడ్డి, దేవరాజ్ యాదవ్, వేమరాజు, శివన్న పాల్గొన్నారు.

ఆశావర్కర్ ఆత్మహత్యకు కారణమైన యమ్ యల్హెచ్పిను సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర-హిందూపురం : వేధింపులు భరించలేక ఫ్లోర్ యాసిడ్ తాగి ఆత్మహత్యకు పాల్పడ్డ ఆశా వర్కర్ శబరిని హిందూపురం ప్రభుత్వ హాస్పిటల్ నందు బుధవారం ఆశవర్కర్ల యూనియన్ నాయకులు పరామర్శించారు. వారు మాట్లాడుతూ గోరెంట్ల మండల కేంద్రంలో పీహెచ్సిలో ఆశా వర్కర్ శబరి మంగళవారం యమ్ యల్ హెచ్ పి వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిందని అనేక రోజుల నుంచి యమ్ యల్ హెచ్ పి. గౌతమి ఆశ వర్కర్లను అనేక హింసలకు గురిచేస్తూ, వేధింపులకు పాల్పడుతూ ఉండేదని, వేధింపులు భరించలేని శభరి మంగళవారం గోరంట్ల మండల కేంద్రంలో 104 వచ్చిన సందర్భంగా వాటి సేవల్లో ఉన్న ఆశా వర్కర్ శబరి పై, వ్యక్తిగత దూషణలకు పాల్పడడంతో అక్కడున్న జన సమూహం ముందే, యంయల్హెచ్పి గౌతమి ఆవేశంతో ఆశ వర్కర్ పై మాట్లాడడంతో, ఆ మాటలు భరించలేని ఆశ వర్కర్ రూములో అక్కడే ఉన్న ఫ్లోర్ యాసిడ్ను తాగి పడిపోయిందని, అక్కడే ఉన్న సిబ్బంది గమనించి, ఆమెకు తాగిన యాసిడ్ పైపుద్వారా వెలుకి తీయడంతో ప్రాణపాయం తప్పిందని తెలిపారు. అక్కడి నుంచి హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. విచారణ జరిపి వెంటనే ఆమెని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లావ్యాప్తంగా ఆందోళనకు దిగుతారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్య దర్శి సౌభాగ్య, జిల్లా ఆఫీస్ బేరర్స్ రాధ, మంజుల, వరలక్ష్మి, అనిత, ముంతాజ్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడమే లక్ష్యం : రోటరీ క్లబ్ సభ్యులు

విశాలాంధ్ర-ధర్మవరం: పేద ప్రజలకు సేవ చేస్తూ, వారికి కంటి వెలుగును ప్రసాదించడమే మా రోటరీ క్లబ్ లక్ష్యమని అధ్యక్షుడు బి.జయసింహ, కార్యదర్శి డి. నాగభూషణ, కోశాధికారి వై. సుదర్శన్ గుప్తా, ఉపాధ్యక్షులు కె. నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ నెల 19వ తేదీన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణ యొక్క కరపత్రాలను సాంస్కృతిక మండలి లో విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు బండి చిన్న పుల్లన్న, కీర్తిశేషులు బండి నారాయణమ్మ వీరి కుమారులు బండి వెంకట నరసింహయ్య, బండి హరి నాథ్, కీర్తిశేషులు పాలగిరి సుశీలమ్మ వీరి కుమారులు పాలగిరి శంకరనారాయణ, కీర్తిశేషులు పాలగిరి నాగలక్ష్మి ,వీరి భర్త పాలగిరి నాగభూషణం-ధర్మవరం వారు దాతలుగా వ్యవహరించడం జరుగుతున్నదని వారు తెలియజేశారు. ఈ ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం రోటరీ క్లబ్- ధర్మవరం, శంకరా కంటి ఆసుపత్రి-బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ-శ్రీ సత్యసాయి జిల్లా వారి సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. పట్టణములో రోటరీ క్లబ్ స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు దాదాపు 60 వేలకు మందికి పైగా కంటి వెలుగును ప్రసాదించడం, ఉచితంగా కంటి అద్దాలను కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఉచిత రవాణా ఖర్చు, ఉచిత ఆపరేషన్, ఉచిత అద్దాల పంపిణీ సేవ కేవలం రోటరీ క్లబ్ కే సాధ్యము అని తెలిపారు. కంటి పరీక్షలు నిర్వహించుకునే వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా గుర్తింపు ఓటరు కార్డు, ఏదేని రెండు జిరాక్స్ కాపీలు, మూడు ఫోటోలు, చిరునామా, సెల్ నెంబర్ తో కూడిన వివరాలు తప్పకుండా శిబిరానికి తీసుకొని రావాలని తెలిపారు. శిబిరం అన్నకు వచ్చువారు ఈ హెచ్ ఎస్ కార్డు గాని, ఆరోగ్యశ్రీ కార్డు గాని, మిగిలిన ఏ కార్డు కూడా తీసుకొని రావలసిన అవసరం లేదు అని వారు స్పష్టం చేశారు. అదేవిధంగా బీపీ, షుగర్ ఎక్కువగా ఉన్నవారు పరీక్షలు నిర్వహించుకొని, తగ్గించుకొని రావాలని సూచించారు. కంటి నిపుణుల సలహాలతో, కళ్ళల్లో ఉచిత లెన్స్ కూడా అమర్చబడునని తెలిపారు. కావున ఈ సదవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంత పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు- సత్రశాల ప్రసన్నకుమార్, రిటైర్డ్ టీచర్ రామకృష్ణ, రత్న శేఖర్ రెడ్డి, సోలిగాళ్ళ వెంకటేశులు, దాత పాలగిరి నాగభూషణం, పిరమిడ్ కేంద్ర సభ్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 09, మే 2024

తండాల మరియు గిరిజనుల అభివృద్ధి చేసే పార్టీకే బంజారాల మద్దతు

బంజారాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

కరావులపల్లి తండాలో బంజారాల ఆత్మీయ సమావేశంలో వక్తల పిలుపు

విశాలాంధ్ర-గోరంట్ల: గిరిజన తండాలు మరియు గిరిజనుల అభివృద్ధికి ఏ పార్టీ కృషి చేస్తుందో ఆ పార్టీకే ప్రతి ఒక్కరు ఐకమత్యంగా మద్దతు ఇవ్వాలని బంజారాలు నిర్ణయించారు, ఈ సందర్భంగా గోరంట్ల మండల పరిధి లోని కరావులపల్లి తండా వద్ద గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద నియోజకవర్గ బంజారాలు ఆత్మీయ కలయిక కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా బంజారాల కుల పెద్దలు మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికలలో భాగంగా బంజారాల అభివృద్ధి ఏ పార్టీ అయితే తోడ్పాటు అందిస్తుందో ఆ పార్టీకి బంజారాల మద్దతు ఇస్తామని, తాండ లలో అభివృద్ధి మౌలిక సదుపాయాలు విద్య,ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భవిష్యత్తులో బంజారాలకు ఏ పార్టీ తోడ్పాటును అందిస్తుందో అలాంటి పార్టీలకు మాత్రమే రాబోయే ఎన్నికలలో మా పూర్తి సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు. అలాగే తండాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఇప్పటికే బంజారాలో రాజకీయంగా ఎంపీ ఎమ్మెల్యే సీట్లలో సరైన న్యాయం చేయలేదని ప్రతి ఒక్కరు ఐకమత్యంగా ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాపారాలలో కూడా బంజారా లు నమ్మకంగా దీటుగా వ్యాపారాలు సాగిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే హక్కుల సాధన కోసం కూడా ప్రతి ఒక్కరు ఒకే మాటపై ఉండి సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలను పక్కనపెట్టి కుల పరంగా ఒకే మాటపై ఉండి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు, ఈ కార్యక్రమంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ వ్యవస్థాపకుడు, పారిశ్రామికవేత్త సునీత శంకర్ లాల్ నాయక్, విశ్రాంతి ఎస్పీ వి రవీంద్రనాయక్, విశ్రాంత స్టేట్ కమిషనర్ రామ్ శంకర్ నాయక్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఒడిత్య శంకర్ నాయక్, జడ్పిటిసి పాలే జయరాం నాయక్, పెదబల్లి శంకర్ నాయక్, శ్రీనివాస్ నాయక్, రాజేష్ నాయక్, జగదీష్ నాయక్ ,రవినాయక్,బాబూ నాయక్, తదితర బంజారా నాయకులు పాల్గొన్నారు.

టీడీపీతోనే అన్ని వర్గాల వారికి సమన్యాయం

విశాలాంధ్ర-కొత్తచెరువు: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని టీడీపీ యువ నాయకుడు పల్లె వెంకటకృష్ణ, కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డికి మద్దతుగా ఆయన కొత్త చెరువు లో బసవన్న కట్ట వీధి , ముస్లింస్ కాలనీ, గాంధీ నగర్ కాలనీలో, బుధవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీడీపీ అధికారంలోకి రాగానే ప్రతి ఏటా రైతులకు రూ.20 వేలు పంట పెట్టుబడి ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాగానే నిరుద్యోగులకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలపై తొలి సంతకం చేస్తారని అన్నారు. అలాగే. జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ యాక్ట్ చట్టం రద్దు చేస్తూ టీడీపీ రెండవ సంతకం చేస్తుందని వెల్లడించారు. ప్రజల భవిష్యత్తు కోసం చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. వైసీపీని గెలిపిస్తే ల్యాండ్ యాక్ట్‌తో ప్రజలకు కష్టాలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్.శ్రీనివాసులు, మండల కన్వీనర్లు రామకృష్ణ , టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ,మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, టీడీపీ నాయకులు కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నన్ను ఆశీర్వదించండి ముదిగుబ్బ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

ముదిగుబ్బకు 30 పడకల ఆసుపత్రితో సహా మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయిస్తా

ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ ఎన్నికల ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ఘన స్వాగతం పలికారు. ఆయన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా మహిళల ను ఆప్యాయంగా పలకరిస్తూ సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరిస్తూ, ప్రజలను కమలం పువ్వు గుర్తుకు ఓటేసి నన్ను ఆశీర్వదించండి అంటూ ప్రజలను కోరుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ మండల కేంద్రంలో ఏ వీధికి వెళ్ళినా అనేక సమస్యలు నెలకొన్నాయి ఐదు సంవత్సరాలుగా ఇక్కడ ఉన్నటువంటి కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి ప్రజలసమస్యలపై దృష్టి పెట్టకుండా కబ్జాలపై దృష్టిపెడుతున్నాడు, మండల వ్యాప్తంగా వేలాది ఎకరాలు భూమి కబ్జా చేశారంటూ చివరికి ముస్లింలకు కేటాయించిన కబరస్థాన్ను కూడా, వైసిపి నాయకులు కబ్జా చేసి ప్లాట్లు వేసుకోవడమేంటంటూ, భూములను కబ్జా చేసిన కబ్జాదారులు పై సమగ్ర విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటానంటూ అదేవిధంగా కబ్జాలకు గురైన బాధితులకు తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత తగిన న్యాయం చేస్తామని, ముదిగుబ్బ మండలానికి 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని, నాణ్యమైన విద్యను అందించేందుకు మహిళా డిగ్రీ కళాశాలను తీసుకొస్తాను , అనేక ఎకరాలు చుక్కల భూముల సమస్యలు ఉన్నాయి అంటూ ఎమ్మెల్యేకు చెప్పుకున్నా తొలగిస్తాను తొలగిస్తాను అంటూ కాలక్షేపం చేశారంటూ ఆయన పేర్కొన్నారు, అదేవిధంగా ముదిగుబ్బ మండల ప్రజలను నన్ను ఒకసారి ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి అంటూ,ముదిగుబ్బ మండలాన్ని అభివృద్ధిలో రూపురేఖలు మారుస్తానంటూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి టీడీపీ, జనసేన,భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిపల్లిలో ఎమ్మెస రాజు గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం

విశాలాంధ్ర-ఆగళి : ఈనెల 13న జరుగునున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎమ్మెస్ రాజు హిందూపూర్ పార్లమెంట్ అభ్యర్థి బి కే పార్థసారథి లను గెలిపించడానికి కోడిపల్లి గ్రామం లో బుధవారం పంచాయతీ టీడీపీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రతి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేసారు. తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్ర భవిష్యత్తు పిల్లలు భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు. సూపర్ సిక్స్ ద్వారా ప్రతి 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వరకు మహిళలకు ప్రతినెల 1500 రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రతి రైతుకు సంవత్సరానికి 20000 అన్నదాత సుఖీభవ నిరుద్యోగ భృతి కింద 3000 రూపాయలు వృథ్యాపు పెన్షన్లు నాలుగు వేలు వికలాంగుల పెన్షన్ 6000 కు పెంపు వంటి పథకాలు చంద్రబాబు అందిస్తారన్నారు. రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి వెళ్ళిందన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ ఉమేష్ సర్పంచ్ నరసింహమూర్తి వాల్మీకి జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ మాజీ ఎంపిటిసి మల్లికార్జున నాయకులు కాంతరాజు రంగనాథ్ తిప్పేస్వామి నారాయణప్ప చంద్రప్ప నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి -రంగన అశ్వర్థ నారాయణ

విశాలాంధ్ర-ధర్మవరం : కాంగ్రెస్ పార్టీ దేశ భవిష్యత్తుకు పునాది రాయి వంటిదని, కాంగ్రెస్ గెలుపుతోనే దేశం, రాష్ట్రంలో శాశ్వత అభివృద్ధి సాధ్య మవుతుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రంగన అశ్వర్థ నారాయణ తెలిపారు. బుధవారం పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ రోడ్, సిద్దయ్యగుట్ట, దుర్గా నగర్, రేగాటిపల్లి రోడ్, సత్యసాయినగర్, జోగోని కుంట, పోతుకుంట కాలనీ, గిర్రాజు కాలనీ జిల్లాలోని వ్యాపా రుల వద్దకు, ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను తెలుపుతూ, ఆంధ్రప్రదేశ్లో కూడా కచ్చితంగా అభివృద్ధి బాటలో నడవాలి అంటే అధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయా లని తెలిపారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతూ మణిపూర్ లాంటి రాష్ట్రాలలో మారణ హోమం సృష్టించిందని ఆరోపించారు. మణిపూర్ ఘటనపై కాంగ్రెస్ అధిష్టానం మొదలుకొని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల కూడా ముక్తకంఠంతో ఖండించారన్న విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో శాంతి భద్రతలను కాపాడాలన్న, ప్రజా స్వామ్యంతో పాటు భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయకుండా చూడాలన్న కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవు తుందని తెలిపారు. కర్ణాటక, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాయని, అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు ఆశీస్సులు తప్పక అందజేస్తా రన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తీసుకురావడంతో పాటు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. చేనేతకు జీఎస్టీని మినహాయింపు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సిఏఏ, ఎన్ఆర్సి, ఎన్‌పిఆర్, యుసిసి చట్టాలను రద్దు చేస్తామని తెలిపారు. రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు, రైతు పెట్టుబడిపై 50 శాతం లాభంతో మద్దతు ధర, ఉపాధి హామీ కూలీకి రోజుకు కనీసం రూ.400ల వేతనం, వృద్ధులకు, వితంతువు లకు రూ.4 వేల పెన్షన్, వికలాంగులకు రూ.6 వేల రూ.పెన్షన్ ఇవ్వబడు తుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ఇండియా కుటుం భకే సాధ్యమవుతుందని తెలిపారు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, ఇల్లు లేని వారికి ఐదు లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం, ప్రత్యేక హెూదా, చేనేత వ్యాపారులు కార్మికుల సంక్షేమానికి చేనేత బ్యాంకు ఏర్పాటు చేస్తామని, పట్టు ముడి సరుకు కొనుగోలుకు 40 శాతం రాయితీ ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి మధు, జేవి రమణ, వెంకటస్వామి, రవి కుమార్ వెంకటనారాయణ, శ్రీని వాసులు, పోలా లక్ష్మీనారా యణ, సీపీఎం నాయకులు ఎస్ హెచ్ భాష, జంగాలపల్లి పెద్దన్న, మారుతి, నాగార్జున, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాహీర్, షమీవుల్లా, నారాయణ స్వామి, అబ్దుల్ మునఫ్,జాఫర్, కరీం, సాయి, శంకర్, రాజు, మెహబూబ్ భాష, మన్సూర్ పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-గోరంట్ల: ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం పురస్కరించుకుని ఈ రోజు నోబెల్ పురస్కార గ్రహీత, అంతర్జాతీయ రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకుడు జీన్ హేంద్రి డునాంట్ జయంతి రోజున పుట్టపర్తి రెడ్ క్రాస్ కార్యాలయము నందు రెడ్ క్రాస్ పితామహుడైన హెన్రీ డునాంట్ చిత్రపటమునకు పూలమాల వేసి సేవలను స్మరించు కొన్నారు. అదేవిధంగా గోరంట్ల ప్రభుత్వ వైద్య శాల లో రెడ్ క్రాస్ ఫామిలీ టెంట్ లో ప్రజలకు వేసవిలో ఉపశమనం కొరకు మజ్జిగ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మెంబెర్స్ జి .ఎం సురేష్, ప్రధాన ఉపాధ్యాయుడు మరియు రెడ్ క్రాస్ మెంబర్ దేవాంగం జగదీశ్వర ,డాక్టర్, రాజు,సాయి దర్శిని అమర్నాథ్, ఆదినారాయనమ్మ, రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ బి.రమేష్,డాక్టర్ వేణుగోపాల్ , డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ ఉషా కె చంద్రశేఖర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అనంతలో మౌలిక వసతులు కల్పిస్తాం-సీపీఐ అనంత అర్బన్ అభ్యర్థి జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంత ప్రజల మెరుగైన ఆరోగ్యం కోసం డంపింగ్ యార్డ్ ను తరలి స్తామని ఇండియా కూటమి సీపీఐ అనంత అర్బన్ అభ్యర్థి సి.జాఫర్ పేర్కొన్నారు. బుధవారం ఆజాద్ నగర్, నీలిమ థియేటర్, తదితర ప్రాంతాల్లో సీపీఐ నాయకులు కార్యకర్తలు విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. జాఫర్ మాట్లాడుతూ... వైసీపీ అనంత అర్బన్ అభ్యర్థి అనంత వెంకట్రాంరెడ్డి అధికారంలోకి రావడంతోనే మూడు నెలల్లో డంపింగ్ యార్డ్‌ని తరలిస్తామని ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి రాగానే డంపింగ్ యార్డ్ పై ఉన్న చెత్తను తరలించకపోగా ఐదు సంవత్సర కాలంలో ఆ చెత్తపై కూడా అవినీతి కార్యక్రమాన్ని చేపట్టాడన్నారు. డంపింగ్ యార్డ్ కోసం గతంలో 18 ఎకరాల ముద్దలాపురం దగ్గర కార్పొరేషన్ పేరుమీద రాగే పరశురాం మేయర్ హయాంలో రిజిస్టర్ అయిం దన్నారు. సీపీఐ పార్టీ అభ్యర్థిగా తాను అధికారంలోకి రాగానే డంపింగ్ యార్డును ముద్దలాపురం తరలించడమే మొదటి కర్తవ్యంగా పని చేస్తామ న్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ కార్యక్రమాన్ని చేపడతామన్నారు. బుక్కరాయసముద్రం చెరువుకు సంబం ధించి 365 రోజులు నీరు నిల్వ ఉండే విధంగా చర్యలు పెడతామ న్నారు. ఎప్పుడైతే నీరు చెరువులో ఉన్నట్లయితే దాదాపు మూడు డిగ్రీల ఎండ వేడిమి తగ్గడంతోపాటు భూగర్భం లో నీటి శాతం పెరుగుతుందన్నారు. ప్రజలకు నీటి సమస్య లేకుండా ప్రణాళిక ద్వారా అందజేస్తామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో జరిగిన అవినీతిని బయట పెడతామన్నారు. ఇండియా కూటమితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. సీపీఐ అనంత అర్బన్ అభ్యర్థి సిజాఫర్ కంకి కొడవలి గుర్తుపై ఓటువేసి బలపరచాలని కోరారు. అలాగే కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వి.మల్లికార్జున హస్తం గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సవాయకారదర్శి పి.నారాయణస్వామి,జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు జే. రాజారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు సీపీఐ నగర్ కార్యదర్శి శ్రీరాములు, సి.లింగమయ్య,పి. రామకృష్ణ, సీపీఐ నగర సహాయ కార్యదర్శి బి.రమణ, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.సంతోష్, ఏ టియుసి జిల్లా అధ్యక్షుడు ఎస్. రాజేష్, నగర సహాయ కార్యదర్శి నాగరాజు, అల్లిపీర, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుళాయి స్వామి, నగర కార్యవర్గ సభ్యులు ఎలుట్ల నారాయణ స్వామి, రామాంజి, చందు బాషా,గాధి లింగంప్పా,వి.కె.కృష్ణుడు, సుందర్ రాజు,మున్నా, ఏఐవైఎఫ్,ఏ.ఐ.ఎస్.ఎఫ్. సీపీఐ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ లోకి చేరిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని బి.జి హళ్లి అగ్రహారం గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డ లింగప్ప, సన్నమారేగౌడు, డాక్టర్. తిప్పేస్వామి శివలింగప్ప, బుధవారం ఉదయం సిడబ్ల్యూసి సభ్యులు డాక్టర్. నీలకంఠాపురం రఘువీరారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. మండల పార్టీ కన్వీనర్ డాక్టర్ గౌడప్పల ఆధ్వర్యంలో నీలకంఠాపురంలోని రఘువీరారెడ్డి స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరగా సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ రఘువీరారెడ్డి తోనే మడకశిర నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ప్రత్యేక హెూదా, విభజన హామీల అమలు చేయడంతో పాటు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని, అలాగే మడకశిర నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కేవలం రఘువీరారెడ్డి తోనే సాధ్యమవుతుందని నమ్మకంతో పార్టీలో చేరమన్నారు.ఈ కార్యక్రమంలో నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీలోకి చేరిన 50వైసీపీ కుటుంబాలు

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నియోజకవర్గ రొద్దం మండలం చోలేమర్రి పంచాయతీ బొమ్మిరెడ్డి పల్లి గ్రామము నుండి 20 కుటుంబాలు మరియు పరిగి మండలం ఎర్రగుంట పంచాయతీ నుండి 30 వైసీపీ కుటుంబాలు వైసీపీ పార్టీ వీడి పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. వారందరికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించి అనంతరం వారి ఉద్దేశించి ప్రసంగిస్తూ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని అందరికీ న్యాయం జరిగే విధంగా భరోసా ఇస్తున్నారని పార్టీని కలిసికట్టుగా నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉన్నదని ఆమె తెలిపారు.

కూటమి ఉమ్మడి అభ్యర్థుల తరపున ప్రచారం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీలోని మంగాపురం 20వ వార్డులో బుధవారం ఉమ్మడి ఎంపీ అభ్యర్థి బి కే పార్థసారథి మరియు ఎమ్మెల్యే అభ్యర్థి సవిత గెలుపు కోసం గడపగడప తిరుగుతూ ఓటర్లకు మోడల్ ఈవీఎం చూపిస్తూ సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలని ఓటర్లను అభ్యర్థించారు. కూటమి అభ్యర్థులు మంచి మెజార్టీతో గెలవాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో 20వ వార్డు ఇన్చార్జి నారాయణ నాయక్. నారాయణస్వామి, పాలడుగు చంద్ర, రామచంద్ర, మాజీ సర్పంచ్ చంద్రకాంతమ్మ, పలువురు మహిళలు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్, అధికారులను కలిసిన టీడీపీ అభ్యర్థి

విశాలాంధ్ర-పెనుకొండ: తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి అభ్యర్థి సవితమ్మ బుధవారం సోమందేపల్లి మండలం నాగినేని చెరువు తండాలో రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ కలెక్టర్ రామ్ శంకర్ నాయక్, మరియు రిటైర్డ్ ఎస్పీ రవీంద్ర నాయక్ ,మరియు ప్రముఖ సామాజికవేత్త కరావులపల్లి శంకర్ నాయక్ ,ని మర్యాదపూర్వకంగా కలిసిన పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ జరగబోవు సాధారణ ఎన్నికలలో మద్దతు ఇవ్వాలని కోరారు.